Senthil
INFOTEK LIMITED
(Formerly Sentil Agrotech Limited)

Regd. & Head Office :
157, Dhanalakshmi Society, Mahendra Hills, East Marredpally,
Secunderabad - 500 026. Telangana. INDIA.
Phone/Fax : +91-40-27731375, (M) 9441070826
CIN : L72200TG1997PLC026943
www.senthilinfo.com, e-mail: senthilinfoteklimited@yahoo.com,

**Date: 16.08.2023**

To
**The Department of Corporate Services**
**BSE Limited**
**Phiroze Jeejeebhoy Towers,**
**Dalal Street,**
**Fort,Mumbai - 400001**

**Re: Compliance for the Period ended 30th June, 2023**
**Ref: Scrip Code: 531980**

Dear Sir,

We are enclosing herewith the following documents towards continuous listing compliance for the quarter ended 30th June, 2023:

1. Unaudited Financial Results for the above said period as published in newspapers:
   - Financial Express in English
   - Ninadam in Telegu

This is for your information and records in compliance with the Listing Regulations.

Kindly acknowledge the receipt.

Thanking you,

yours truly
For **SENTHIL INFOTEK LIMITED**

DESHNA JAIN
Digitally signed by DESHNA JAIN
Date: 2023.08.16 16:30:25 +05'30'

**Deshna Jain**
**(Company Secretary & Compliance Officer)**

Encl: As stated above

## నాటి పేదవాడి ఆహారం...

# నేడు స్టార్ హెూటళ్లలో ఖరీదైన డిష్

- బీపీ షుగర్‌లతో తగ్గుతున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు
- పెరుగుతున్న జొన్న రొట్టెల తయారీ కేంద్రం



**కోదాడ, ఆగస్టు 14 (నినాదం న్యూస్):** ఆరు దశాబ్దాల క్రితం సమాజంలో జొన్నలు రాగులు సజ్జలు పేదల ఆహారంగా ఉండేవి. నీటి సదుపాయాలు లేక వరి తక్కువగా పడటం మూలంగా బియ్యం వాడకం చాలా తక్కువగా ఉండేది. వర్షాధారిత పంటలు జొన్నలు సజ్జలు రాగులు వంటి తృణ ధాన్యాలను ఎక్కువగా పండించే వారు వీటి ధర కూడా చాలా తక్కువగా ఉండేది. ఇక వరి బియ్యం అత్యంత ఖరీదైన వస్తువు గా ఉండేది సంపన్నులు మాత్రమే బియాన్నీ తినే వారు. బియ్యం ధర అధికంగా ఉండి పేదలు కనుక్కోలేక జొన్న అన్నం తినే వారు. పండుగ కో పబ్బా నికో పేదవారు అన్నం వండుకుని తిని ఖరీదైన అన్నం తిన్నావా ని సంతృప్తి పొందే వారు. ఇక మిగతా రోజులు మొత్తం జొన్న అన్నం జొన్న రొట్టెలు జొన్న జావ సంకటి తిని హాయిగా జీవించేవారు. కాగా ప్రస్తుతం వాతావరణంలో మార్పులు ఆహారపు అలవాట్లలో మార్పులు, రసాయనిక ఎరువులతో పండించిన ఆహారం పదార్థాలతో పరిస్థితి తారుమారైంది 40 ఏళ్లు దాటిన వారి నుంచే బీపీ షుగర్ గుండె జబ్బులు వంటివి దాపురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్యానికి హానికలిగించే ఫాస్ట్ ఫుడ్ లు నూనె వస్తువులు అంత శ్రేయస్కరం కాదని వైద్యులు చెబుతున్నారు దీంతో గత ఆరు ఏడు దశాబ్దాల కాలంలో పేదలు తిన్న ఆహారం నేడు ధనికులకు దివ్య ఔషధంగా మారింది. కారులో తిరిగేవారు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నవారు రాజకీయ పదవుల్లో కొనసాగే వారు వారి ప్రస్తుత ఆహారం నాటి జొన్నలు తదితరులు సద్దలు రాగులు గా మారింది. ఇదే ఆహారం ప్రస్తుతం స్టార్ హెూటళ్లలో ఖరీదైన డిష్ గా ఉన్నది. దేశానికి రాజు గా చెప్పే ప్రధానమంత్రి వద్దనుండి షుగర్ వ్యాధి ఉండి సైకిల్ రిక్షా తొక్కే సామాన్యుని వరకు దివ్యౌషధం జొన్న రొట్టె జొన్న జావా కావడం విశేషంగా ఉంది ప్రస్తుతం మార్కెట్లో కేజీ బియ్యం 50 రూపాయలు ఉండగా కే జొన్నల ధర 90 రూపాయలు ఉందంటే ఆశ్చర్యపోవాల్సిన వస్తుంది ఒకప్పటి పేదవాని ఆహారం గింజలు నేడు సంపన్నులకు ఔషధాలు గా మారాయి. ఇప్పటికీ అర్థశాస్త్రంలో గిఫెన్ వైపరీత్యం అంటే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ వాటి డిమాండ్ లో మార్పు లేకపోవడం అని చెబుతోంది గిఫెన్ వస్తువులుగా జొన్నలు రాగులు సజ్జలు తైదలు చెప్పేవారు. అంటే వీటి ధర పెరిగినప్పటికీ నిత్యవసర వస్తువులు కాబట్టి ఆరోజు పేదలు తప్పనిసరిగా కొనుక్కుని తినేవారు కాగా ఆనాటి పేదవాని ఆహారం నేడు సంపన్నులకు పరమాన్నం గా మారింది ఫలితంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు చైనా వంటకాలు సెంటర్లు పడిపోతున్నాయి పట్టణాల్లో ఎక్కడ చూసినా జొన్న రొట్టెల తయారీ కేంద్రాలు వెలుస్తున్నాయి .ఇండ్ల లో సహితం సంపన్నులు బియ్యానికి బదులు జొన్నలు కొనుక్కొని పలురకాల ధాన్యపు గింజలు కలిపి నూనె లేకుండా రొట్టెలు వేసుకొని తినే పరిస్థితి ఏర్పడింది. గుమా గుమలాడే నేతి పదార్థాలకు వంటకాలకు కాలం చెల్లింది. మళ్లీ పూర్వకాలం నాటి మట్టికుండలో వండిన జొన్న బువ్వ సద్ద బువ్వ, ఘటికలు జావలకు డిమాండ్ పెరుగుతుంది. ఫైబర్ పుష్కలంగా లభించే ఈ పదార్థాల వాడకంతో శరీరంలో చక్కెర నిల్వలు తగ్గి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎంతో ఉపశమనం కలుగుతుంది దీంతో మధుమేహం ఉన్న పేదా సాదా ధనిక గొప్ప అని వ్యత్యాసం లేకుండా జొన్నలు రాగులు తైదల వాడకాన్ని అధికంగా చేస్తున్నారు. వైద్యులు సహితం ఇదే ఆహారం మంచిదాన్ని వారు తింటూ వారి వద్దకు వచ్చే రోగులకు ఇదే సలహా ఇస్తున్నారు. దీంతో పట్టణంలో మహిళలకు ఉపాధి కూడా పెరిగింది జొన్న రొట్టెలు తయారు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ఏది ఏమైనా పూర్వీకుల మాట సద్ది మూట అని చెప్పడంలో సందేహం లేదు.


# సెంథిల్ ఇన్‌ఫోటెక్ లిమిటెడ్

157, ధనలక్ష్మీ సొసైటీ, మహేంద్ర హిల్స్, ఈస్ట్ మారేడ్ పల్లి, సికింద్రాబాద్- 500026, తెలంగాణ, ఇండియా

CIN No: L72200TG1997PLC026943

**జూన్ 30, 2023 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల నమూనా**

రూ.లక్షలలో

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సం॥రం ముగింపు |
|---|---|---|---|---|
| | 30.06.2023 (ఆడిట్ కానివి) | 31.03.2023 (ఆడిట్ అయినవి) | 30.06.2022 (ఆడిట్ కానివి) | 31.03.2023 (ఆడిట్ అయినవి) |
| ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 2.75 | 3.50 | 2.50 | 11.76 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము (పన్నుకు మరియు అసాధారణ ఐటమ్స్ ముందు) | 0.10 | 0.13 | 0.10 | 0.50 |
| ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము నికర లాభము (అసాధారణ ఐటమ్స్ తరువాత) | 0.10 | 0.13 | 0.10 | 0.50 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుల తర్వాత (అసాధారణ ఐటమ్స్ తరువాత) | 0.10 | (0.01) | 0.10 | 0.45 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | 0.10 | (0.01) | 0.10 | 0.45 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) | 505.00 | 505.00 | 505.00 | 505.00 |
| ఒక్కొక్క షేరు ప్రకారం ఆదాయం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) బేసిక్ (రూ.) | 0.00 | (0.00) | 0.00 | 0.01 |
| డైల్యూటెడ్ (రూ.) : | 0.00 | (0.00) | 0.00 | 0.01 |

గమనికలు:
1) ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి, ఆగస్టు 12, 2023న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశములో ఆమోదించడమైనది.
2) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు మరియు సంవత్సర ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. త్రైమాసికపు మరియు సంవత్సరపు ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com వద్ద కూడా లభ్యమగును.

బోర్డు వారి ఆదేశానుసారం
సెంథిల్ ఇన్‌ఫోటెక్ లిమిటెడ్ తరఫున
సం/- సి. పిట్చండి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 12.08.2023



# VBC FERRO ALLOYS LIMITED

Regd office : 6-2-913/914, 3rd Floor, Progressive Towers, Khairatabad, Hyderabad-500 004.
CIN:L27101TG1981PLC003223 Website: www.vbcfal.in E-mail:vbcfalhyd@gmail.com

**30 జూన్, 2023 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాలు**

(రూ. లక్షలలో)

| క్ర. సం | వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|
| | | 30.06.2023 ఆడిట్‌కానివి | 31.03.2023 ఆడిట్‌అయినవి | 30.06.2022 ఆడిట్‌కానివి | 31.03.2023 ఆడిట్‌అయినవి |
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 1,008.15 | 4,654.07 | 5,571.00 | 17,566.53 |
| 2. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) రూ.లలో (పన్నుకు, మినహాయించిన/లేదా అసాధారణ ఐటములకు ముందు) | 15.84 | 190.80 | 445.96 | 66.28 |
| 3. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 15.84 | 190.80 | 445.96 | 272.77 |
| 4. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్నుకు తరువాత (మినహాయించిన/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 15.84 | 420.69 | 371.52 | 272.77 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభము/(నష్టం) కలిగియుండిన (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తరువాత)) | 15.84 | 420.69 | 371.52 | 272.77 |
| 6. | పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 1639.50 | 1639.50 | 1639.50 | 1639.50 |
| 7. | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వు కలుపకుండా) క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు | -2,947.28 | -2,963.12 | -2,864.37 | -2,963.12 |
| 8. | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిననూ మరియు కొనసాగకపోయిననూ) 1. బేసిక్: | 0.10 | 2.57 | 2.27 | 1.66 |
| | 2. డైల్యూటెడ్: | 0.10 | 2.57 | 2.27 | 1.66 |

గమనిక:
1. సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.vbcfal.in వద్ద కూడా లభించును.
2. పైన తెలిపిన స్వతంత్ర ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు తేది: 14.08.2023న జరిగిన కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించడమైనది.

బోర్డువారి ఆదేశానుసారం
విబిసి ఫెర్రో అల్లాయిస్ లిమిటెడ్ తరఫున
సం/- (ఎం.వి. అనంత కృష్ణ)
పూర్తికాలపు డైరెక్టర్
DIN: 00897536

తేది: 14.08.2023
ప్రదేశం: హైదరాబాద్


# వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు

- ఎల్బీనగర్ పరిధిలో శంకుస్థాపనల సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి






**సిటీబ్యూరో, ఆగస్టు 14 (నినాదం న్యూస్):** జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ పరిధిలోని సరూర్ నగర్ విజయపురి కాలనీలో ఎస్ఎన్ డిపిలో భాగంగా వాటర్ డ్రెయిన్, కాంపౌండ్ వాల్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర విద్య శాఖ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి, స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు సుంకారి రాజుతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. విజయపురి కాలనీ అభివృద్ధి కోసం రూ.598.00 లక్షల వ్యయంతో వాటర్ డ్రెన్ ను శంకుస్థాపన చేశారు. వర్షాకాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని, దానికి ఎస్ఎన్ డిపిలోని స్ట్రామ్ వాటర్ బాక్స్ డ్రెన్ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు జోనల్ కమిషనర్ పంకజం, డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి, ఇతర అధికారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐలో "పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ"



**హైదరాబాద్, ఆగస్ట్ 14 (నినాదం న్యూస్):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయం కోఠి, ఈ నెలలో నిర్వహించే ముఖ్యమైన కార్యక్రమాలలో భాగంగా ఏకేఏఎం (అకామ్) కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ ఝింగ్రాన్, సిజిఏం రాజేష్ కుమార్, హైదరాబాద్ సర్కిల్స్ లో "పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ" చేశారు. ఎల్ హెచ్‌ఓలో పనిచేస్తున్న ఎస్ బిఐ సిబ్బంది అందరితో కూడా అదే విధంగా ఈ ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపించడానికి, మన జాతీయ జెండా పట్ల గర్వాన్ని పెంపొందించడానికి "హర్ ఘర్ తిరంగా" ప్రచారాన్ని ఎస్ బిఐ సిబ్బంది అందరూ చేపట్టారు. జాతీయ జెండాతో సెల్ఫీలు తీసుకుని అప్‌లోడ్ చేశారు. 'మేరీ మాతి మేరా దేశ్' ప్రచారం ద్వారా మాతృభూమికి, మన జాతిని రక్షించుకునేందుకు పోరాడిన 'వీరులకు' నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొని మొక్కలు, మట్టి, దియాలతో "పంచప్రాణ్ ప్రతిజ్ఞ" తీసుకుని తమ సంఘీభావాన్ని ప్రదర్శించారు. తరువాత సిబ్బంది అంతా "రాష్ట్రగాన్" కోసం సమావేశమయ్యారు. 1947లో భారతదేశం అనుభవించిన వేదన, బాధల గురించి నేటి తరానికి తెలియజేయడానికి తెలంగాణలోని 19 శాఖలలో బ్యాంక్ నిర్వహించిన "విభజన భయానక స్మృతి దినం" ఎగ్జిబిషన్‌ను కూడా ప్రారంభించారు. హైదరాబాద్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖలో ఈ ఎగ్జిబిషన్ ప్రారంభించబడింది. ఎస్ బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ ఝింగ్రాన్, చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్, హైదరాబాద్ సర్కిల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంజు శర్మ, (జనరల్ మేనేజర్ ఎన్ డబ్ల్యు -1), డిప్యూటీ జనరల్ మేనేజర్లు, ఇతర సీనియర్ మేనేజ్‌మెంట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్‌కు పదమూడు కాదు

# ఒక్కటి కూడా గెలువరు

- నాలుగునెలల్లో మీరంతా మాజీలే
- కేబుల్ బ్రిడ్జి మళ్లీ కుంగుతుందనే పక్కదారి పట్టించే ప్రయత్నం
- నగరంలో 132 కోట్లు కాదు,1032 కోట్లు పెట్టినా ఇంకా మట్టి రోడ్లు, డ్రైనేజీలు మిగిలిపోతాయి.
- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14 (నినాదం న్యూస్):** ఉమ్మడి జిల్లాలో పదమూడు నియోజక వర్గాల్లో బిఆర్ఎస్ గెలుస్తుందని విర్ర వీగుతున్న గంగుల కమలాకర్ కు సీన్ రివర్స్ కాబోతుందని ఒక్క టైన గెలిచే పరిస్థితి లేదని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 132 కోట్లతో నగరంలో మట్టి రోడ్లు లేకుండా చేస్తున్నామని అందులో ఇంకా 25 కోట్లు మిగులుతున్నాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నగరంలో మట్టి రోడ్లు లేకుండా చేయాలంటే 1032 కోట్లు ఖర్చు చేసినా ఇంకా మట్టి రోడ్లు, డ్రైనేజీలు మిగిలి ఉంటాయని నరేందర్ రెడ్డి అన్నారు. విలీన గ్రామాలు శివారు కాలనీలలో ఎంతో చేయాల్సింది ఉందని అన్నారు. భారీ వాహనాలు వెళ్తే కేబుల్ బ్రిడ్జి మళ్లీ కుంగుతుందని వీకెండ్ మస్తి పేరు మీద ప్రజల దృష్టి మళ్ళించే ప్రయత్నం చేస్తున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. వీకెండ్ రెండు రోజులు వదిలి పెడితే మిగితా రోజులలో ఎందుకు భారీ వాహనాల కు అనుమతిస్తలేరని ఆయన ప్రశ్నించారు. సమద్ నవాబ్ మాట్లాడుతూ... ఖాజీపూర్ లోని గంగుల కమలాకర్ ఫామ్ హౌస్ వక్ఫ్ బోర్డు ఆస్తి కాదని నిరూపిస్తే మేం ఏ శిక్షకైనా సిద్ధమే అని అది వక్ఫ్ ఆస్తి అని పూర్తి ఆధారాలు మేము పాత్రికేయ మిత్రులకు ఇస్తున్నాం వారం రోజులలో కాదని గంగుల కమలాకర్ నిరూపించాలని లేకపోతే అది వక్ఫ్ ఆస్తి అని ఒప్పుకొని కమలాకర్ ప్రకటించినట్టు వక్ఫ్ భూమితో పాటు మూడు ఎకరాలు ఇవ్వాలని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్, రహ్మత్ హుస్సేన్, కుర్ర పోచయ్య, దండి రవీందర్, ముల్కల కవిత, ఎండి చాంద్, జీడి రమేష్, ఎగ్గడి శారద, లయాక్, నెల్లి నరేష్, నాగుల సతీష్, ముక్క భాస్కర్, మహాలక్ష్మి, సయ్యద్ ఖలీల్, ముల్కల యోన తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరంపై తక్షణమే ఫిర్యాదు

- రూ. 2,54,000 రికవరీ చేసిన జిల్లా పోలీస్
- అమౌంట్ రికవరీ కాపీని బాధితునికి అందజేసిన ఎస్పీ
- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
- సైబర్ మోసానికి గురి అయితే1930 లేదా డయల్ 100 కి తక్షణమే పిర్యాదు చేయండి
- ఎస్పీ ఎగ్గడి భాస్కర్




**జగిత్యాల కలెక్టరేట్ ఆగస్టు 14 (నినాదం న్యూస్) :** మెగా కంపెనీలో సూపర్వైజర్ గా పని చేస్తున్న వినోద్ కుమార్ కి తన బ్యాంక్ అకౌంటులో మినిమమ్ బ్యాలెన్స్ మెయింటైన్ చేయనందున క్లోజ్ చేస్తున్నామని మెసేజ్ రావడం వల్ల గూగుల్ లో బ్యాంక్ కస్టమర్ కేర్ నెంబర్ గురించి తెలుసుకొని ఆ నెంబర్ ఫోన్ చేయడం ద్వారా ఆ నెంబర్ నుండి మాట్లాడిన సైబర్ నేరగాడు వినోద్ కి గూగుల్ ప్లే స్టోర్ నుండి క్విక్ సపోర్ట్ అనే అప్లికేషన్ డౌన్లోడ్ చేయవలసిందిగా తెలిపాడు. వెంటనే ఆ యాప్ డౌన్లోడ్ చేసిన వినోద్ ఇదే మొబైల్ నెంబర్ తన ఇంకో బ్యాంక్ అకౌంట్ కి లింక్ ఉండటం వల్ల ఆ అకౌంట్ లో ఉన్న 4,70,000/- రూపాయలను సైబర్ నేరగాడు క్యూబిక్ యాప్ ను ఉపయోగించి విత్ డ్రా చేసుకున్నాడు. వెంటనే మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే 1930కి కాల్ చేసి వెల్గటూర్ పోలీస్ స్టేషన్ సంప్రదించగా కేసు నమోదు చేసి ఆ కేసును సైబర్ టీంకు అప్పగించగా వారు కేసును ఛాలెంజింగ్ గా తీసుకొని 2,54,000 రికవరీ చేసి సోమవారం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బాధితునికి అమౌంట్ రికవరీ కాపీని అందించారు. పై సైబర్ నేరం చేదనలో కీలక పాత్ర వహించి బాధితుడికి డబ్బులను రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించిన ఐటీ సెల్ ఎస్.ఐ దినేష్ , ఐటీ సిబ్బందిని జిల్లా ఎస్పీ భాస్కర్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ వలలో పడి ఎవరైనా నగదును నష్టపోతే వెంటనే సైబర్ హెల్ప్లైన్ నంబర్ 1930 లేదా డయల్ 100 కు చేయవచ్చని లేదా(www.cybercrime.gov.in) వెబ్ సైట్ ద్వారా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేయవచ్చని తక్షణ ఫిర్యాదుతో పోగొట్టుకున్న నగదును తిరిగి పొందడానికి అవకాశం ఉంటుంది అన్నారు.ఫిర్యాదు అందిన తరువాత సంబంధిత పోలీసు అధికారులు త్వరితగతిన పరిశీలించి, ధృవీకరించి అట్టి విషయాన్ని బ్యాంకులకు ఏ వాలెట్ ద్వారా నగదును కోల్పోయారో ఆ యాజమాన్యానికి పంపి కోల్పోయిన నగదును నేరగాళ్లకు చెందకుండా తగిన చర్యలు తీసుకోంటమన్నారు.

## ఎల్ఐసిలో

# "విభజన భయానక దినోత్సవం"

**హైదరాబాద్, ఆగస్ట్ 14 (నినాదం న్యూస్):** ఎల్ఐసి ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ ఆఫీసులో సోమవారం "విభజన భయానక దినోత్సవాన్ని" పాటించింది. ఎల్ఐసి జోనల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ఎల్ కె శ్యాంసుందర్, ఉద్యోగులు, ప్రజలందరి ప్రయోజనం కోసం ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. విభజనతో అల్లాడిన లక్షలాది మంది ప్రజల వేదన, బాధలను ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారు. ఎల్ఐసి జోనల్ మేనేజర్ ఎల్.కె. శ్యాంసుందర్ ప్రసంగిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 14వ తేదీని "విభజన భయాందోళనల సంస్మరణ దినం"గా ప్రకటించిందని అన్నారు. దేశ విభజన సమయంలో దాదాపు 13 మిలియన్ల మంది ప్రజలు కొత్త ప్రాంతాలకు వలస వెళ్లవలసి వచ్చిందన్నారు. వలసల తీర్మానం ఏకగ్రీవమైనప్పటికీ ప్రజల కష్టాలు దయనీయంగా ఉన్నాయని తెలిపారు. ఈ బాధాకరమైన ప్రక్రియలో, కనీసం 5 లక్షల మంది ప్రజలు మరణించారని ఆవేదన వెలిబుచ్చారు. అయితే సహజీవనం అందరికి అవసరమని అన్నారు. విభజన సమయంలో యావత్ భారతదేశం అనుభవించిన బాధలను గుర్తు చేస్తూ సామరస్యం, శాంతిని కాపాడుకోవడానికి మనల్ని మనం పునరంకితం చేసుకోవాలని పిలుపునిచ్చారు.